క్లుప్తంగా

నేడు సమావేశం

దస్తురాబాద్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో డివిజన్‌స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఏఈ కేశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. డీఈ నాగరాజు, ఇతర అధికారులు రానున్నారని.. ఖానాపూర్, కడెం, మామడ, పెంబి మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం

కుంటాల: ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమని భైంసా డీఎం హరిప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని ఓలా శివాలయం, లింబా(బి) లోలెవెల్ వంతెనల వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం సదరు వంతెనలను పరిశీలించారు. హైమద్‌పాషా, నర్సింలు, సాయన్న, రాజేశ్వర్, ఫహీం తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో తోకల లక్ష్మణ్‌కు చెందిన ఆవు ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. లక్ష్మణ్ అన్న రాములు ఉదయం గ్రామ శివారులోని అటవీ ప్రాంతానికి ఆవులను మేత కోసం తోలుకెళ్లాడు. ఆవు మేస్తూ విద్యుత్ సరఫరా అవుతున్న స్తంభానికి ఉన్న సపోర్టు తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.50 వేలు ఉంటుందని.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు. ఏఎల్‌ఎం రవీందర్ ఘటనా స్థలాన్ని పరిశీలించగా పశువైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో ఆవుకు పంచనామా నిర్వహించారు.

'ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలి'

లక్ష్మణచాంద: గుండాల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గంగన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుండాల–కరకగూడెం అటవీ ప్రాంతమైన రఘునాథపాలెంలో గ్రేహౌండ్స్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్ట్ పార్టీ అజ్ఞాత దళ నేతలను కాల్చి చంపడాన్ని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా శాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు చేపట్టి తెలంగాణలో రక్తపాతానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

గణేశ్ ఉత్సవ సమితి కమిటీ ఎన్నిక

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ గణేశ్ ఉత్సవ కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు జాదవ్ విఠల్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా గంగ్రత్ ఈశ్వర్, అధ్యక్షుడిగా ముప్పిడి రవి, ప్రధాన కార్యదర్శిగా దోనగిరి మురళి, ఉపాధ్యక్షులుగా కందుల హరీష్, అనుముల శ్రావణ్, కాల్ల రాజు, చింతకుంట శ్రీనివాస్, అదుముల్ల నరేందర్, కుర్ర నరేశ్, ఎల్లుల్ల అనిల్, కత్తి సుధాకర్, సుంకరి సాయి, రంజిత్, కోశాధికారిగా మూర్తి ప్రభాకర్, కార్యదర్శులుగా కూన సతీశ్, ముప్పిడి రాకేశ్, కొండజి నరేందర్, సల్ల కిషన్, కోనేటి ఆనంద్, పతికే రమేశ్, వస్త్రాల శివప్రసాద్, ప్రచార కార్యదర్శులుగా సోనునాయక్, సాయికుమార్, గోవింద్ కోయల్కర్, లీగల్ సెల్ కన్వీనర్లుగా అంజుకుమార్‌రెడ్డి, షేర్ నరేందర్ ఎన్నికయ్యారు.

వందేళ్లు పూర్తి చేసుకున్న 'సార్వజనిక్ గణేశ్'



సార్వజనిక్ గణేశ్ వద్ద సభ్యులు

భైంసా: పట్టణంలోని కుమార్‌గల్లీలో సార్వజనిక్ గణేశ్ మండలి వందేళ్లు పూర్తిచేసుకుంది. మండలి సభ్యులంతా బ్యాండ్‌మేళాల మధ్య నృత్యాలు చేస్తూ భారీ వినాయక విగ్రహాన్ని మండపానికి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అనంతరం కాలనీవాసులు పూజలు చేశారు. వందేళ్లుగా ఈ మండలి సభ్యులు చవితి ఉత్సవాలను కొనసాగిస్తున్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

లోకేశ్వరం: మండలంలోని సాథ్‌గాం, కిష్టాపూర్, మన్మద్ గ్రామాల్లో రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆదివారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దేగాంలోని తన నివాసంలో ప్రొసీడింగ్ పత్రాలను ఆయా గ్రామాల ప్రజలకు అందజేశారు. సాథ్‌గాం నుంచి సుద్దవాగు వరకు రోడ్డు మరమ్మతులకు రూ.2 లక్షలు, సాథ్‌గాం నుంచి పెండ్‌పల్లి రోడ్డు వరకు మరమ్మతుల కోసం రూ. లక్ష, కిష్టాపూర్ నుంచి మన్మద్ పీఆర్ రోడ్డు వరకు రూ.లక్ష మంజూరయ్యాయి. రత్నాకర్‌రావు, సాయారెడ్డి, ముత్తన్న, శేఖర్‌రెడ్డి, గణపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్‌పటేల్ ఉన్నారు.



ఖానాపూర్‌లో గణేశుడి వద్ద మున్సిపల్ చైర్మన్ సత్యం, నేతలు



భైంసారూరల్: మాటేగాంలో ఎమ్మెల్యే రామారావుపటేల్ పూజలు



కుంటాలలో పూజలు నిర్వహిస్తున్న యువకులు



లోకేశ్వరం : ధర్మోరలో పూజలు చేస్తున్న భక్తులు



నిర్మల్‌టౌన్: బుధవార్‌పేట్‌లో నెంబర్-04 గణేశుడు



భైంసాటౌన్: గణేశ్‌నగర్‌లో గణపయ్య వద్ద భజరంగ్ యూత్ సభ్యులు



దస్తురాబాద్‌లో పూజలు చేస్తున్న భక్తులు



లక్ష్మణచాంద: వడ్యాల్‌లో పూజలు చేస్తున్న యువకులు

కొలువుదీరిన బొజ్జ గణపయ్య..

జిల్లావ్యాప్తంగా వినాయకచవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణాలు, గ్రామాల్లోని ప్రతి వీధిలో ముస్తాబు చేసిన మండపాల్లో బొజ్జ గణపయ్య వివిధ రూపాల్లో దర్శనమిచ్చాడు. కొందరు ఇళ్లలో గణేశుడి ప్రతిమను ప్రతిష్ఠించుకొని పూజలు చేశారు. భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉత్సవాల సందర్భంగా సందడి నెలకొంది. – సాక్షి నెట్‌వర్క్



ముధోల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



సారంగాపూర్: జామ్ గ్రామంలో..



నిర్మల్‌టౌన్: ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న ఎస్పీ జానకీషర్మిల



పాలజ్‌లో పూజలు చేస్తున్న కుభీర్ ఎస్సై రవీందర్



భైంసారూరల్: కామోల్‌లో పూజలు చేస్తున్న భక్తులు

మట్టి ప్రతిమలు పంపిణీ



ప్రతిమలు పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

భైంసాటౌన్: పట్టణంలోని పద్మావతి కాలనీలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం గణనాథుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ సంఘచాలక్ కృష్ణదాస్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, జిల్లా సహ కార్యదర్శి పెరుగు నవీన్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కాశీనాథ్, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు దామహిపాల్ విగ్రహాలు అందజేశారు. పట్టణానికి చెందిన చిన్నపిల్లల వైద్యులు విజయానంద్, వ్యాపారి బచ్చువార్ శివకుమార్ ఆధ్వర్యంలోనూ మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగు శ్రీనివాస్, రాజేందర్, వీహెచ్‌పీ నగర కార్యదర్శి శివకుమార్, మారుతి, కల్యాణ్, లంక గంగాధర్, రాజు, సాయి, కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మణచాందలో విగ్రహాలు అందిస్తున్న ఈటెల కవిత-శ్రీనివాస్ దంపతులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీమహాలక్ష్మి హీరో షోరూం ఆధ్వర్యంలో భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. షోరూం నిర్వాహకులు మైలారపు భూమన్న, భూమేశ్ తదితరులు ఉన్నారు.

1100 మట్టి వినాయకుల పంపిణీ

భైంసా: పట్టణంలోని గాంధీగంజ్‌లో శివశంకర్ కిరాణం, ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో 1,100 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఏటా శివశంకర్ బచ్చువార్ తన మిత్రబృందంతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఈటెల కవిత–శ్రీనివాస్ దంపతులు గ్రామస్తులకు 180 గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, నాగేష్, రజనీకాంత్, రవి, కల్లెడ భూమన్న, సిరాజ్, బిక్కునూరి రాజు, సృజన్, వినేశ్, సురేశ్, గంగయ్య, లింగన్న, సాయేందర్, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భోసిలో కర్ర వినాయకుడు..

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో కొలువుదీరిన కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. శనివారం ప్రతిష్ఠాపనకు నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలతోపాటు మహారాష్ట్రలోని ఆయా గ్రామాల భక్తులు తరలివచ్చారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన దుర్గప్రసాద్ మూడు తులాల వెండి ఓంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. 11 రోజులపాటు నిత్యాన్నదానం ఉంటుందని వారు పేర్కొన్నారు.

సప్తాహం ప్రారంభం..

గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆలయంలో ప్రారంభమైన తాళసప్తాహం ఏడు రోజులపాటు కొనసాగుతోందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయంలో హోమం నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.



కొలువుదీరిన కర్రవినాయకుడు

నిమజ్జనం షురూ..

• గంగమ్మ ఒడికి గణనాథుడు



నిర్మల్‌లోని బంగల్‌పేట చెరువు వద్ద..

భైంసాటౌన్: వినాయకచవితి సందర్భంగా ఇళ్లలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు.. ఆదివారం గడ్డెన్నవాగు ప్రాజెక్టు నీటిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

కుభీర్: మండలంలోని కుప్టి గ్రామంలో ఆదివారం గణేశుడి నిమజ్జనం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ తరఫున వినాయక చవితి మరుసటి రోజే నిమజ్జనం చేయడం ఆనవాయితీ. శ్రీకృష్ణ మందిరం వద్ద అన్నదానం అనంతరం వాగులో నిమజ్జనం చేశారు. వీడీసీ అధ్యక్షుడు వై.లింగన్న, కమిటీ సభ్యులు బి.పోతన్న, చందుపటేల్, పాండురంగ్ పటేల్, జల్దారి శ్రీనివాస్, జలాల్‌మియా ఉన్నారు.



భైంసాలో నిమజ్జనం చేసేందుకు వచ్చిన భక్తులు

సోన్: వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కడ్తాల్, గంజాల్, కూచన్‌పెల్లి గ్రామాల్లో వినాయకుడి మండపాలను పరిశీలించి మాట్లాడారు. ఎస్సై గోపి, పోలీస్ సిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట చెరువులో నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం చిన్నారులు వినాయకుడిని తీసుకొచ్చి చెరువులో నిమజ్జనం చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో కొందరు చిన్నారులు స్థానిక వాగులు, చెరువుల్లో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు.

బాధిత కుటుంబాలకు సాయం



వానల్‌పాడ్‌లో సాయం చేస్తున్న మోహన్‌రావు

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన కదం భోజారం ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఆదివారం మోహన్‌రావుపటేల్ ప్రజాట్రస్ట్ వ్యవస్థాపకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావుపటేల్ వానల్‌పాడ్ వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి తల్లి కదం అన్నబాయికి రూ.10వేలను ఆర్థికసాయంగా అందించారు. సుభాశ్‌పటేల్, గంగాధర్, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.



దస్తురాబాద్‌లో సాయం అందిస్తున్న సభ్యులు

దస్తురాబాద్: మండల కేంద్రానికి చెందిన బరిగేల వెంకటేశ్ ఉపాధి నిమిత్తం ఘనా దేశం వెళ్లి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబానికి మండల కేంద్రానికే చెందిన బోర్‌వెల్ అసోసియేషన్ సభ్యులు రూ.90 వేలను ఆర్థికసాయంగా అందించారు. మారవేణి రాము, శ్రావణ్, రాజు, రామస్వామి, నరేశ్, రాము పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

శివసత్తులకు జీవనభృతి అందించాలి

దస్తురాబాద్: శివసత్తులకు రూ.16వేల జీవనభృతి అందించాలని శివసత్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాబురావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మున్యాల గ్రామంలో శివసత్తుల జిల్లా కమిటీ నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జ్యోతి, శంకరవ్వ, సత్తన్న, పద్మయ్య, రాజవ్వ, ధర్మక్క, మునిందర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టర్ ఏర్పాటు

ఖానాపూర్: పట్టణంలోని ఐదో వార్డు పరిధిలో ఉన్న ఇంద్రానగర్‌లో బోరు పనిచేయకపోవడంతో కౌన్సిలర్ పరిమి లత సురేశ్ రూ.15వేలు వెచ్చించి మోటారుకు స్టార్టర్ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో గణేశ్, లాలూ, ప్రవీణ్, రమేశ్, గంగాధర్, రాహుల్, కల్యాణ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలో మస్కాపూర్ ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవ) ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఉద్యోగులను సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు చిలుకూరి వెంకట్రాములు, అటవీశాఖలో ఎఫ్‌ఎస్‌వోగా పదోన్నతి పొందిన చిలుకూరి సునీల్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న చిలువేరు వెంకట రాములును వేర్వేరుగా సన్మానించారు. కార్యక్రమంలో మేవ అధ్యక్షుడు పుప్పాల కృష్ణ, గౌరవ అధ్యక్షులు అంబటి గంగన్న, వడ్లూరు మునీందర్, బల్గం గంగన్న, భూమన్న, శంకర్, పుప్పాల గజేందర్, హెచ్‌ఎం నరేందర్ తదితరులున్నారు.

కార్మికులకు అండగా గల్ఫ్ సమితి

నర్సాపూర్(జి): దోహా ఖతార్‌లో పని చేస్తున్న మన దేశ కార్మికులకు గల్ఫ్ సమితి ఉంటుందని ఆ సమితి అధ్యక్షుడు మైదం మధు తెలిపారు. ఆదివారం ఆయన దోహా ఖతార్ నుంచి 'సాక్షి'తో మాట్లాడారు. గల్ఫ్ సమితి స్థాపించి పదేళ్లు పూర్తయినట్లు పేర్కొన్నారు. కార్మికులకు ఉచిత ఎయిర్ టికెట్, ఉచిత బీమాలు, గల్ఫ్‌లో మరణించిన వారి మృతదేహాలను ఇండియాకు తరలించడం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో కార్మికులను గల్ఫ్ సమితి ఆదుకున్నట్లు పేర్కొన్నారు. ఖతార్‌లో ఉన్న కార్మికులందరూ గల్ఫ్ సమితిలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. గల్ఫ్ సమితి ఉపాధ్యక్షుడు గడ్డి రాజు, ఐసీబీఎఫ్ సభ్యులు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నియామకం

కడెం: మండలంలోని పెద్దూర్‌తండాకు చెందిన ఇస్లావత్ మోహన్‌నాయక్ బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ నగేశ్, రితేశ్‌రాథోడ్, అంజుకుమార్‌కు, మహేందర్, శ్రీనివాస్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వైద్యశిబిరం

నిర్మల్‌ఖిల్లా: జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాకు చెందిన వైద్యులు డాక్టర్ అప్పాల చక్రధారి, కె.మురళీధర్ సూచించారు. జిల్లా ఐఏపీ, ఐఎంఏ, ఏపీఐ సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్, మహాలక్ష్మి కాలనీల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యులు డాక్టర్ దామెర రాములు, ముకేశ్, బి.రవి, సి.రవి, ప్రణీత్, శ్రీకర్, దయాకర్, డాక్టర్ జి.రమేశ్, కె.మురళీధర్, టి.సంతోష్, ఎ.చైతన్య, స్థానిక కౌన్సిలర్ పద్మాకర్, సిబ్బంది నేరేళ్ల హన్మంతు, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే భవిష్యత్తు

కుంటాల: కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పలువురు వక్తలు కొనియాడారు. కుంటాలకు చెందిన సబ్బిడి దేవేందర్, జుట్టు శ్రీకాంత్ ఇటీవల గురుకులాల్లో పీఈటీలుగా, తాటిసాయి తేజ గ్రూప్–4 ఉద్యోగానికి ఎంపికయ్యారు. అలాగే తాటి సోమేశ్వర్, సక్రపు గజేందర్, మానాజీ గారి సిద్ధిరాం ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. వీరిని ఆదివారం కుంటాల మున్నూరు కాపు సంఘ భవనంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సట్ల గజ్జారాం, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు తోట రాఘవేందర్, ఉపాధ్యక్షుడు జక్కుల గజేందర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి వివేకానంద, గంగన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

డొంగుర్‌గాం వాసికి అవార్డు

నర్సాపూర్ (జి): మండలంలోని డొంగుర్‌గాం గ్రామానికి చెందిన గంజాల భూమేశ్‌కు పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు లభించింది. ఈయన 12 ఏళ్లుగా రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నందుకు ఆదివారం గుంటూరులోని కెన్నెడీ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డును ప్రదానం చేశారు. ప్రస్తుతం భూమేశ్ జిల్లా కేంద్రంలోని విన్నర్స్ హైస్కూల్లో రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గం



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

మామడ: పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కృష్ణ కిశోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాజన్న, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా చక్రధర్, మండల కార్యదర్శిగా సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షురాలిగా శిల్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేంద్రబాబు, రమణరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మైస అరవింద్‌కుమార్ పాల్గొనగా ఎన్నికల అధికారులుగా పరమేశ్వర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి వ్యవహరించారు.